ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 209
శనివారం 08 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## కూటమి అభ్యర్థులే మెజారిటీ స్థానాలు గెలవాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

"స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంకండి. మెజారిటీ స్థానాల్లో కూటమి అభ్యర్థులే గెలవాలి" అని సహచర మంత్రులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు ఉండవల్లి నివాసంలో సహచర మంత్రులకు లోకేశ్ గురువారం అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పలు అంశాల మీద మాట్లాడారు. ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. "ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో వైకాపా ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం, వ్యవస్థల పతనం, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్న తీరు గురించి తెలియజేయాలి. ఇంటింటి ప్రచారాన్ని వేగంగా పూర్తి చేయడం కాదు...ప్రతి ఇంటి వద్దా వీలైనంత ఎక్కువ సమయం గడపాలి. ప్రభుత్వం వల్ల వారికి కలుగుతున్న లబ్ధి వివరిస్తూ ఆయా కుటుంబాలతో ఓ భావోద్వేగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. సర్ డ్రాఫ్ట్ నివేదిక వచ్చాక అర్హులెవ్వరూ ఓట్లు కోల్పోకుండా చూడాలి" అని లోకేశ్ 2

## ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది

### సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

దేశం గర్వించే కళ.. చేనేత కళ అని, మన రాష్ట్రం ఇలాంటి కళలకు నిలయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే చీర తయారు చేశారని గుర్తు చేశారు."చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి చేసేవారు. చీరాలను ఒకప్పుడు మినీ ముంబయి అనేవారు. అనేక చేనేత ఉత్పత్తులకు గుర్తింపు తీసుకొచ్చారు. 1.27లక్షల మంది ఈ రంగంపైనే ఆధారపడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. నేత కార్మికులు తెదేపాకే ఓటు వేశారు. సబ్సిడీపై చేనేతలకు విద్యుత్ ఇస్తామన్నాం.. మాట నిలబెట్టుకున్నాం. చేనేతలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తున్నాం. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. చేనేతలకు రూ.25వేలు ఇస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చాం. ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది.. 2లో



## చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నాం..

### అందుకు ఈ పథకమే నిదర్శనం

- చీరాలలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సాయం
- ఎన్నికల్లో చెప్పని హామీని కూడా నెరవేర్చామన్న ముఖ్యమంత్రి
- చేనేత వర్గాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్, పెన్షన్ పథకాలను వివరించిన సీఎం
- చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం కొత్తపేట గ్రామంలో 'నేతన్న సేవలో' అనే కొత్త పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 179 కోట్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకునే ఆగస్టు 7వ తేదీని మరపురాని రోజుగా మార్చాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా, చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామనడానికి 'నేతన్న సేవలో' పథకమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

## జెన్‌జీ నిరసన దేశ వ్యతిరేకం కాదు వారి ఆందోళనలో నిజాయితీ ఉంది



- ప్రసంగించటం, ఎన్నికలు గెలవటమే నాయకత్వం కాదు
- అసమానతలున్నన్ని రోజులు రిజర్వేషన్లుంటాయి
- నవతరం భేటీలో
- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

నవతరం (జెన్ జీ) మనోవేదన నిజమైనదేనని, వారి ఆందోళనలో నిజాయితీ ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ కితాబిచ్చారు. నిరసన తెలిపేందుకు, అధికారాన్ని ప్రశ్నించేందుకు, సంస్కరణలు కోరేందుకు విద్యార్థులకు హక్కు ఉందన్నారు. జెన్‌జీ నిరసనలు నిర్వహించకూడదని తాను ఎన్నటికీ అనబోనని స్పష్టంచేశారు. వారి ఉద్యమాన్ని దేశ వ్యతిరేక కార్యకలాపంగా ముద్రవేయడం సరికాదని హెచ్చరించారు. జంతర్ మంతర్‌లో పోలీసులకు, నిరసనకారులకు మధ్య వివాదం ఏ విధంగా తలెత్తిందో కానీ యువతరంపై తన విశ్వాసం అచంచలమైనదని భాగవత్ స్పష్టం చేశారు. గురువారం ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్ (ఐఐఎంయూఎన్) సంస్థ 15వ వార్షికోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దాదాపు రెండువేల మంది జెన్‌జీ, జెన్ ఆల్ఫా ప్రతినిధులతో ఆరెస్సెస్ చీఫ్ సంభాషించారు. వివిధ అంశాలపై ఆయన ఏమన్నారంటే...

**నిరసన కూడా చర్చలో భాగమే :** "దేశ యువత ఆశలు ఆకాంక్షలపై నాకు విశ్వాసముంది. పూర్వపు తరాల్లో అధికారాన్ని ప్రశ్నించే తత్వం లేదు. అయితే జెన్‌జీ తీరు వేరు. 2లో

## హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి

- దిశ చట్టాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- అనిత డమ్మీ హోంమంత్రి అన్న వరుదు కల్యాణి
- జగన్ పై కక్షతోనే దిశ చట్టాన్ని రద్దు చేశారని ఆరోపణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 'దిశ' చట్టం బిల్లును వెనక్కి తీసుకుంటూ కూటమి ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయంపై స్పందించిన వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి... హోంమంత్రి అనిత ఒక 'డమ్మీ' హోంమంత్రిగా 2లో

## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

- డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన
- లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ
- డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్
- విద్యా దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు.ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల 2లో



## వైసీపీ దీక్షా శిబిరాలపై దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే: బొత్స సత్యనారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

డీఎస్సీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలోని దీక్షా శిబిరంపై దాడి చేసి టెంట్లు ధ్వంసం చేయడం, కార్యకర్తలు, మహిళలపై రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేయడం రాజకీయ ఉన్మాదానికి 2లో

## వైసీపీ నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు పెడుతున్నారు




- మాజీ ఎమ్మెల్యే ముస్తఫాను జైల్లో పరామర్శించిన కాకాణి గోవర్ధన్, అంబటి రాంబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

కిడ్నాప్ కేసులో అరెస్టై నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముస్తఫాను మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు పరామర్శించారు. అనంతరం మీడియాతో కాకాణి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కావాలనే వైసీపీ నాయకులను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్తఫాతో పాటు ఆయన కుమారుడిపై కూడా 2లో

## జగన్ వెనుక ఉన్నది గంజాయి బ్యాచ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 07)

గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ వెనుక ఉన్నది జన్-జీ కాదని, గంజాయి బ్యాచ్ అని హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. జగన్ పైశాచికంగా వ్యవహరిస్తున్నారని, గొడ్డలి పార్టీ విన్యాసాలు చూసి దేశం సిగ్గుపడుతోందని విరుచుకుపడ్డారు. సచివాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసం, అరాచకాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. "జగన్ అడుగు బయట పెడితే విధ్వంసం, అరాచకమే. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసును చుట్టుముట్టి, వైకాపా నాయకులు ప్రవర్తించిన తీరును జగన్ ఖండించకపోవడం సమర్థనీయమా? నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను పరామర్శించడం ద్వారా ప్రజలకు ఎలాంటి సంకేతం ఇస్తున్నారో జగన్ చెప్పాలి?" అని ప్రశ్నించారు. "పరామర్శల పేరుతో ఉద్రిక్తతలు సృష్టించడం, పోలీసు విధులకు అడ్డుపడడం, బలప్రదర్శనలు చేయడమే జగన్ పనిగా పెట్టుకున్నారు. ఆయన పర్యటనల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. రాజకీయాల కోసం సామాన్యులను జగన్ ఇబ్బంది పెడుతున్నారు. అధికారం కోసం సొంత బాబాయిని చంపించారు. కన్న తల్లిని ఇంట్లో నుంచి గెంటేశారు. భస్మాసురుడికి పట్టిన గతే జగన్‌కూ పడుతుంది" అని అనిత విమర్శించారు. "యువకులకు మద్యం పోయించి, అరాచకంగా వ్యవహరించేలా వారిని జగన్ రెచ్చగొడుతున్నారు. దేవరపల్లిలో ఓ దుకాణాన్ని నాశనం చేసి, 2లో

# మాదిగ ఉద్యోగుల జాతీయ సదస్సుకు మాదిగలు తరలిరావాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)

మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ సదస్సు ఈనెల 9వ తేదీ ఒంగోలులోని తిరుమల బాలాజీ ఫంక్షన్ హాలులో జరగనున్నట్లు ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఇంచార్జి దేవరపల్లి భిక్షాలు మాదిగ తెలిపారు. అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఉదయం 9గంటలకు కలెక్టరేట్ వద్దగల అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద నుండి 1000 మంది ఉద్యోగులతో ప్రదర్శన ప్రారంభమై సభా వేదిక వరకు సాగుతుందన్నారు. ఈ జాతీయ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందా కృష్ణమాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. జాతీయ మహాసభకు హాజరయ్యే మాదిగ ఉద్యోగులంతా డ్రెస్ కోడ్ తెల్ల షర్ట్, నల్ల ప్యాంట్ వేసుకోవాలి అని కోరారు. మీడియా సమావేశంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు బొంత ఏసుదాస్, కత్తి ఐజాక్ మాదిగ, సొట్టా నరేంద్రబాబు, రవిరాజు, శేషు, పేముల సునీల్ కుమార్, టి కిషోర్ బాబు, పసుమర్తి ఇజ్రాయెల్, శ్యామ్, ప్రభుదాస్, ఆనంద్, జె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో బాపట్ల జిల్లా భేష్ కలెక్టర్ వినోద్‌కుమార్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 7)

పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ విశేషంగా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. శుక్రవారం వేటపాలెం మండలం కొత్తపేటలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయ చేనేత సేవా పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ సేవలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై సీఎం సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న అర్జీలు, వాటి పరిష్కారంపై సమీక్ష సందర్భంగా రాష్ట్ర సగటు కంటే బాపట్ల జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం మెరుగ్గా ఉందని చంద్రబాబు అభినందించారు. అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లాలో ప్రభుత్వ సేవల అమలు, ప్రజల స్పందన బాగుందని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గంలో ప్రభుత్వ సేవల అమలు తీరును మరింత మెరుగుపర్చాలని సీఎం సూచించారు. అనంతరం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఆర్డీవో నరసింహారావుతో సీఎం మాట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ప్రజల నుంచి మరింత మంచి స్పందన వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో చేనేత, జౌళి, వస్త్ర పరిశ్రమలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నాం..

చేనేత కేవలం ఒక వృత్తి కాదని, అది భారతీయ సంస్కృతికి, దేశం గర్వించదగ్గ కళకు ప్రతీక అని కొనియాడారు. ఒకప్పుడు చేనేత ఉత్పత్తులతో 'మినీ ముంబై'గా పేరుగాంచిన చీరాలకు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేనేత వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా కింద రూ. 4,000 పింఛను అందిస్తున్నామని, దీని ద్వారా 85 వేల మందికి ఏటా రూ. 420 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ. 79 కోట్లు అందించామన్నారు.

చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ. 10 కోట్లతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం తెలిపామని, హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమం ద్వారా కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలో రూ. 4,200 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ద్వారా చేనేత రంగానికి మరింత ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూటమి అభ్యర్థులే మెజారిటీ స్థానాలు గెలవాలి

పేర్కొన్నారు. "ఎల్‌నినో పరిస్థితుల్ని అసెంబ్లీ వేదికగా వివరిద్దాం. ప్రజాసమస్యల పరిష్కారానికి అసెంబ్లీని వేదికగా చేసుకుందాం. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇద్దాం" అని సూచించారు.

## ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది

తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాం. సంజీవని పేరుతో రూ.2.50లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది లేని పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చాం. రెండేళ్లలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌జీ నిరసన దేశ వ్యతిరేకం కాదు

ఈ తరం ప్రశ్నలు అడిగి వాటికి హేతుబద్ధమైన సమాధానాలు కోరుతుంది. ప్రజాస్వామ్యంలో నిరసన కూడా న్యాయమైన చర్చలో భాగమే. అయితే నిరసన ఏకాభిప్రాయాన్ని నిర్మించే దిశగా ఉండాలే తప్ప విభజనలు సృష్టించరాదు. ప్రజల ఆందోళన స్వరాన్ని వినడానికి నిరాకరిస్తే జనం ఉద్యమం వైపు మళ్లుతారు. ఈ యావత్ ప్రక్రియ లక్ష్యం ఏకాభిప్రాయాన్ని సాధించడమే తప్ప విభజనలు సృష్టించడం కాదు.

## హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి

మారారని తీవ్రస్థాయిలో విమర్శిస్తూ, ఆమె తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం జగన్ పై ఉన్న కక్షతోనే దిశ చట్టాన్ని రద్దు చేశారని ఆరోపించారు.

మహిళలకు రక్షణగా నిలిచే దిశ చట్టాన్ని రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని కల్యాణి డిమాండ్ చేశారు. కావాలంటే చట్టం పేరు మార్చినా తమకు అభ్యంతరం లేదని, కానీ మహిళల రక్షణ కోసం ఆ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరారు.

## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల వరకు పలుచోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేసి, నాయకులను నిర్బంధించారని వివరించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని చెబుతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచారు.

1. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి.
2. ప్రస్తుతం రూ.9,000 కోట్లకు చేరిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
3. ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున గత రెండేళ్ల బకాయిలతో సహా నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలి.

"చంద్రబాబు గారూ... మీరు దీక్షా శిబిరాలను ధ్వంసం చేయవచ్చు, పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయించవచ్చు. కానీ డీఎస్సీ లీకేజీ ఆధారాలను చెరిపేయలేరు. నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు పెడుతున్నారు

తప్పుడు కేసు నమోదు చేశారని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో తనతో పాటు అంబటి రాంబాబు కూడా జైలుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

కేవలం వ్యాపార సంబంధిత వివాదాన్ని రాజకీయంగా మార్చి, ముస్తఫాకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో సహా బనాయించిన కేసులన్నీ అక్రమమేనని విమర్శించారు. వైసీపీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయం కూటమి నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు.

## జగన్ వెనుక ఉన్నది గంజాయి బ్యాచ్

పేదల ఉపాధిని దెబ్బతీశారు. మిర్చి రైతుల పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డుకు వెళ్లి రైతులను తన బౌన్సర్లతో కొట్టించారు. జగన్ కారు కింద సింగయ్య అనే వ్యక్తి చనిపోతే పట్టించుకోలేదు. తెనాలిలో గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లను నియంత్రణలో పెట్టాలని పోలీసులు చర్యలు తీసుకుంటే దాన్నీ తప్పుపట్టారు. జగన్‌ను కట్టడి చేయాలి.. చేస్తున్నాం." అని పేర్కొన్నారు.

## వైసీపీ దీక్షా శిబిరాలపై దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే బొత్స సత్యనారాయణ

పరాకాష్ఠ అని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షా శిబిరం టెంట్‌పై మూత్ర విసర్జన చేయడం, మల్లాది విష్ణును వ్యాన్‌లో తరలిస్తుంటే జెండా కర్రతో దాడికి తెగబడటం రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు అద్దం పడుతోందన్నారు.దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే బాధితులైన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం విచారకరమని బొత్స విమర్శించారు. డీఎస్సీ నియామకాల అక్రమాలపై ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించాలని, ఈ దందాకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగేది లేదని బొత్స స్పష్టం చేశారు.

# దళితులకు ఇళ్ల స్థలాలు, పట్టాలు వెంటనే ఇవ్వాలి

### ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని ప్రజాసంఘాల ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)



అర్హులైన దళిత కుటుంబాలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని, ప్రతి దళిత కాలనీకి స్మశానాల కోసం కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కెవిపిఎస్, ఐద్వా, సిఐటియు తదితర ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం ఒంగోలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు నగర కన్వీనర్ టి మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఒంగోలు నగరంలో ఇప్పటికీ వేలాది దళిత కుటుంబాలకు సొంత ఇంటి స్థలం లేకపోవడం దురదృష్టకరమన్నారు. కుల వివక్షత లేని సమాజం కోసం 'సామాజిక శంఖారావం' పేరుతో గత నెల 16 నుంచి 26 వరకు నగరంలోని దళిత కాలనీల్లో నిర్వహించిన పరిశీలనలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు దుర్భర జీవనం సాగిస్తున్నాయని, రోజువారీ కూలి పనులే ఆధారంగా జీవిస్తున్న దళిత కుటుంబాలకు ఇంటి అద్దె, కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క సెంటు స్థలం కూడా దళితులకు కేటాయించలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అగ్రహారం, వెంగముక్కలపాలెం ప్రాంతాల్లో రూ.250 కోట్ల ప్రజాధనంతో కొనుగోలు చేసిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని రక్షించి అర్హులైన దళిత కుటుంబాలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధారావారికుంటలో 23 ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న 125 మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మిక కుటుంబాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. పలుమార్లు సర్వేలు నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గుర్రం జాషువా కాలనీలో 11 మందికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని, మదర్ థెరిసా కాలనీ, దత్తాత్రేయ కాలనీ, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లోనూ పట్టాల సమస్యలు నెలకొన్నాయని, విచారణ చేపట్టి అర్హులందరికీ యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. నేతాజీ కాలనీ ప్రజలు మృతదేహాల అంత్యక్రియల కోసం మూడు కిలోమీటర్ల దూరంలోని స్మశానానికి వెళ్లాల్సి వస్తోందని, సమీపంలోని ప్రభుత్వ భూమిలో కనీసం ఒక ఎకరం స్మశానానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. గుర్రం జాషువా కాలనీ, ఎన్టీఆర్ కాలనీలకు కేటాయించిన 70 సెంట్ల స్మశాన స్థలానికి వెళ్లే దారిని ఆక్రమించారని, వెంటనే ఆక్రమణలు తొలగించి దారిని అందుబాటులోకి తేవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్ల హామీలు నెరవేర్చలేదన్నారు ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకుడు జి. రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అనంతరం తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసులు, బివి రావు, ఘట్టమనేని శ్రీనివాసరావు, కొర్నెపాటి శ్రీనివాసరావు, కె మోహన్‌రావు, కెవిపిఎస్ నాయకుడు ధారా వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకురాలు ప్రేమలత, సీనియర్ నాయకులు టి భక్తసింగ్ రాజు, రాఘవరావు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోట్రావులపాడు అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 7)

శుక్రవారం మండలంలోని మోట్రావులపాడు అంగన్వాడీ కేంద్రమునందు "ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు" సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ పుట్టిన తొలి గంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టడం చేయాలని, ఇవి తొలి టీకాతో సమానమని, రోగ నిరోధక శక్తిని పెంపొందించి ఇన్ఫెక్షన్లు, అలెర్జీల నుండి కాపాడుతాయని, బిడ్డ కోరినప్పుడల్లా రోజుకు 8-12 సార్లు పాలు ఇవ్వాలని, బిడ్డకు తల్లి చర్మ స్పర్శ కలిగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని, అనుబంధ ఆహారం జోడిస్తూ రెండు సంవత్సరములు ఆ తర్వాత కూడా కొనసాగించవచ్చునని, తల్లిపాలు ఇవ్వడం వల్ల అండాశయ, బ్రెస్ట్ క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని అన్నారు. తల్లి బిడ్డకు సరిగా పాలు ఎలా పట్టాలో చూపించడమైనది. శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గురించి అవగాహన కలిగించిరి. పాలు ఇవ్వడం తల్లి బాధ్యత తాగడం బిడ్డ హక్కు అని, తల్లిపాలను ప్రోత్సహిద్దాం- ఆరోగ్య వంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం అని ప్రతిజ్ఞ చేసిరి. తదుపరి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించిరి. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, సునీత, బసవమ్మ, సహాయకురాలు రత్తమ్మ, గ్రామంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

08.08.26 శనివారం


## వెలుగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్ఈతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 7)**

వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిర్వాసితుల ప్రతినిధులతో కలిసి మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, వెలుగొండ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అబూ తాలింని కలిసి వారి సమస్యల పై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు ఎదుర్కొంటున్న పునరావాస సమస్యలు, భూసేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అర్హులైన ప్రతి నిర్వాసితుడికి పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం, పునరావాస కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వెలుగొండ నిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధికారులను కోరారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగే వరకు వారి (తరువాయి 4లో...)

## చీరాలలో విజయవంతంగా
# ముగిసిన చంద్రన్న పర్యటన
## హైలెట్‌గా మారిన చంద్రబాబు నాడు పర్యటన

ఇప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిచేది కొండయ్యే

వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ విమర్శ

చీరాలలో ఎయిర్ పోర్టు కడతానని హామీ

గోవాను తలపించేలా సూర్యలంక, చీరాల బీచ్ ఆధునీకరణ





**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 7)**

కొత్తపేటలో జరిగిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతంగా సాగింది. తొలుత హెలిపాడ్ వద్ద మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య, నరేంద్ర వర్మ రాజు, ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సభా ప్రాంగణ వద్దకు చేరుకున్న చంద్రబాబు సమావేశంలో మాట్లాడిన మాటలు కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నింపింది. చీరాల, సూర్యలంక బీచ్ లను గోవా మాదిరి తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పక్క రాష్ట్రాల నుంచి కూడా సూర్యలంక, చీరాల చూడటానికి పర్యాటకులు ఉత్సాహంగా వస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వీటిమధ్య ఎయిర్ పోర్ట్ కడతానని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో నియోజకవర్గ ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేశారు. దండుపాడు రోడ్డు, శానిటేషన్ తదితర వాటికి నిధులు కేటాయిస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. చీరాలలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా కొండయ్య అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభలో స్పష్టం చేశారు. ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఖజానా లేకపోయినా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నానని చెప్పారు. ఒకవైపు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూనే మరొకవైపు వైసీపీ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డాడు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకొనని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రౌడీయిజం తగ్గిందని, తాను ముఖ్యమంత్రిగా ఉంటే రౌడీల వెన్నులో వణుకు పుడుతుందని చెప్పారు. ఇప్పుడు రౌడీయిజం గణనీయంగా తగ్గిందని చంద్రబాబు చెప్పారు. అలాగే చేనేతలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, వారి సంక్షేమమే తన లక్ష్యమని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో చేనేతలకు గడ్డు పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో చేనేతలకు గుర్తింపు తీసుకువచ్చింది తానేనని పేర్కొన్నారు. మరొకవైపు ప్రతిపక్ష వైపు విమర్శలు గుప్పిస్తూనే పాలనాపరంగా అధికారుల తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. (తరువాయి 4లో...)

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

నాడు పబ్లిసిటీ పిచ్చితో పాసుపుస్తకాలు, సర్వే రాళ్ల పై జగన్ తన బొమ్మలు వేసుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారు

నేడు రాజముద్రతో రైతులకు పాసుపుస్తకాలు అందిస్తున్నాం

ఈ నెలాఖరులో వెలిగొండ ప్రారంభిస్తాం

పొగాకు రైతులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంది

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 7)**

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం జరుగుమల్లి మండలం పాలేటిపాడులో జేసీ కల్పనా కుమారితో కలిసి మంత్రి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం పాసు పుస్తకాల మీద, ప్రభుత్వం ప్రజలకి ఇచ్చే ఇళ్ల స్థలాల హద్దు రాళ్ళ మీద కూడా వాళ్ల ఫోటోలు , పేర్లు వేసుకుని రూ. 600 కోట్ల ప్రజా ధనం వృథా చేసిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రాజ ముద్రతో నూతన పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గర్భ కండ్రిక, చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంక్షేమమే ద్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నదాత సుఖీభవతో దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టుబడి సాయం కోసం ఏడాదికి రూ. 20 వేలు ఇస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. (తరువాయి 4లో...)

## ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

జిల్లా కలెక్టర్ పి రాజబాబు

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 7)**

శుక్రవారం జిల్లా కలెక్టర్ పంగులూరు మండలం టి కొప్పరపాడులో గురువారం రాత్రి పల్లె నిద్ర చేసి వచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంలో భాగంగా టి కొప్పరపాడు గ్రామంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా కొప్పరపాడు అంగన్వాడీ కేంద్రం డ్రైనేజీ, ఇంటింటికి చెత్త సేకరణ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరు, ఎఫ్ఎస్‌టిపి సెంటర్ తదితరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూసి పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించడం జరిగిందన్నారు. అదే విధంగా అంగన్వాడి సెంటర్‌కు వెళ్లే దారి డ్రైనేజీ సిస్టం పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డ్రైనేజీ సమస్యలను అధిగమించే విధంగా మ్యాజిక్ డ్రైన్స్ పథకం కింద డ్రైన్‌ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వచ్చిన సమస్యల్లో రెవెన్యూ, ఫ్యామిలీ సమస్యలు కూడా ఉన్నాయన్నారు. రైతులు తమ పంట పొలాలకు వెళ్లడం అనేది ప్రాథమిక హక్కు అని, ఈజ్ ఆఫ్ యాక్ట్ కింద వారి పొలాలకు వెళ్లేందుకు దారిని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తుల పై ప్రైవేట్ వ్యక్తుల ఆజమాయిషి ఉండకూడదని, అట్లా ఉన్న ప్రైవేటు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు



## కొత్త జిల్లాలో కౌలు రైతుల కష్టాలు



కౌలు కార్డులు ఇచ్చేదెప్పుడో

ఆవేదనలో 7 వేల మంది అన్నదాతలు

రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న కౌలు రైతులు

పట్టించుకోని రెవిన్యూ శాఖ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 7)**

రైతు ప్రభుత్వం అని పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. రైతుల కోసం అది చేస్తాం...ఇది చేస్తాం అంటూ హామీలు ఇస్తుంటారు. కానీ మార్కాపురం నూతన జిల్లాలో కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఆవేదనతో ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాల్సి ఉంది. ప్రతి ఏటా జూన్ 15 నుండి జులై 15 లోపు రెవిన్యూ అధికారులు రైతులకు కౌలు కార్డులు అందజేస్తారు. కానీ నూతనంగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో కౌలు కార్డులు ఇవ్వకపోవడంతో రైతన్నలు తాము సాగు చేసే పంటలకు భీమా చేయించుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం నూతన జిల్లాను చేసినా రైతలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. రెవిన్యూశాఖలో కీలకమైన సిసిఎల్ లో కౌలు కార్డుల యాప్‌ను పునరుద్ధరించాల్సిన రెవిన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి మండలంలో 1796 మంది కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాల్సి ఉంది. (తరువాయి 4లో...)

## రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారునికి తక్కువ ధర

ఇదే రైతు బజార్ల ఏర్పాటు లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 7)**

కూరగాయలు, పండ్లు అమ్మకం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర, వినియోగదారులకు తక్కువ ధరకు వాటిని అందించడమే రైతు బజార్ల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో శుక్రవారం రైతు బజార్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూరగాయలు, పండ్లు పండించే రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరకే లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ రైతు బజార్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. మార్కెట్ యార్డ్ ఫీజులు, దళారీ కమిషన్ లేకుండా నేరుగా రైతులు అమ్ముతున్నందున అమ్మిన రోజే వారికి డబ్బు చేతికి వస్తుందన్నారు. రైతులు పండించిన వాటిని వారే అమ్ముకోవడం వల్ల నష్టం కూడా ఉండదని వివరించారు. పొలం నుండి నేరుగా రైతు బజార్లకు తీసుకురావడం వల్ల నాణ్యత, తాజాదనం ఎక్కువగా ఉంటుందన్నారు. బహిరంగ మార్కెట్లో ధరలు పెరగకుండా వీటి ద్వారా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. రైతు బజార్ అనేది రైతు - వినియోగదారునికి వారధిగా నిలబడుతుందన్నారు. వీటివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో (తరువాయి 4లో...)

## కొత్త జిల్లాలో కౌలు రైతుల కష్టాలు

పామూరు మండలంలో 1305 మందికి, పీసీపల్లిలో 1274 మందికి, సిఎస్‌పురంలో 1012 మందికి, వెలిగండ్ల మండలంలో 920 మందికి, హనుమంతునిపాడు మండలంలో 924 మంది కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాల్సి ఉంది. కనిగిరి నియోజకవర్గంలోనే 7231 మందికి కౌలు కార్డులు ఇవ్వాల్సి ఉండగా మార్కాపురం జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది రైతులకు కౌలు కార్డులు ఇవ్వాల్సిన రెవిన్యూశాఖ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కౌలు రైతుల పట్ల రెవిన్యూ అధికారులు అలివిగాని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న పాలకులు, ఉన్నతాధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ నెల 15వ తేదీ లోపు రైతులు తాము సాగు చేసే పంటలకు భీమా చేసుకోవాల్సి ఉంటుంది. పాలకులు, అధికారులు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ కౌలు రైతులకు కౌలు కార్డులు ఇప్పించాలన్న ఆలోచన వారికి కలగకపోవడం రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురి చేస్తుంది. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యుద్ధప్రాతిపదికన మార్కాపురం జిల్లాలోని కౌలు రైతులందరికీ కౌలు కార్డులు ఇచ్చి భీమా సౌకర్యం పొందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన



సబ్సిడీకి వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు అందిస్తున్నారు. కష్ట కాలంలో పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గతేడాది రూ. 300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. వెలుగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక యుద్ధ ప్రాతిపదికన వెలుగొండ పనులు పూర్తి చేశామన్నారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అన్నదాత సుఖీభవ, దీపం 2 పథకం, ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పాలేటిపాడు గ్రామంలో రూ.70 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. త్వరలోనే గ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి స్వామి తెలిపారు.

## వెలుగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్ఈతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భేటీ



తరఫున నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం. విజయ సునీత గారు, వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్ఈ శ్రీ అబూ తాలిం గారు నిర్వాసితులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చీరాలలో విజయవంతంగా ముగిసిన చంద్రన్న పర్యటన



జిల్లాలో అన్నా క్యాంటీన్ నిర్వహణ తీరు, పారిశుధ్యం బాగా ఉందని దీనిపై మంచి మార్కులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. అలాగే వీధిలైట్లు, మంచినీరు, మెప్మా పనితీరు సరిగా లేదని, సవరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు. పనితీరు మెరుగు పడకపోతే సహించేది లేదని చెప్పారు. మీరు నాకు కాదు ప్రజలకు జవాబు చెప్పాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. గ్రీవెన్స్ సెల్, పరిపాలన విభాగాలను సక్రమంగా నిర్వహిస్తున్నారు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ లను ముఖ్యంగా అభినందించారు. ఈ సభలో మహిత అనే విద్యార్థిని చంద్రబాబు నాయుడు జీవిత చరిత్రను పెన్సిల్ పై లిఖించి ముఖ్యమంత్రికి అందించింది. దీంతో ముగ్ధుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలికను అభినందించాడు. అనంతరం వివిధ స్టాల్స్ ను చంద్రబాబు నాయుడు ఆసక్తిగా తిలకించారు, కుప్పడం చీరల ప్రత్యేకతను, జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డు గురించి కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు స్పష్టంగా వివరించారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

తీసుకోవడం జరుగుతుందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరిగిందని కొన్ని ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేసి ఉన్నందున వారికి నీళ్లు ఇచ్చే విధంగా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఎఈ, ఎంపీడీవో, తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకొని త్రాగునీటిని ఇచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకి తదితరులకు రాష్ట్రస్థాయిలో నుంచి వచ్చే అర్జీలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. వచ్చిన పిటిషన్లలో ఫైనాన్స్ ఆధారిత సమస్యలు, నాన్ ఫైనాన్స్ సమస్యలు ఉన్నాయని, ఫైనాన్స్ కు సంబంధించిన వాటిని ప్రభుత్వం నుండి తగు అనుమతులు తీసుకుని చేపట్టడం జరుగుతుందని, నాన్ ఫైనాన్స్ సమస్యలకు సంబంధించి తక్షణ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జ్యోతి కుమారి, డ్వామా పీడీ జోసెఫ్, డిఆర్‌డిఏ పిడి నారాయణ, జిల్లా వైద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిపిఓ అనుపమ, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాసరావు, మండల రెవెన్యూ అధికారి సింగారావు, మండల పరిషత్ అధికారి స్వరూప రాణి, వివిధ శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు. తొలుత టీ కొప్పరపాడు గ్రామ సచివాలయం వద్ద పచ్చదనం పెంపొందించడంలో భాగంగా కలెక్టర్ పి రాజబాబు చెట్టు నాటారు.









## రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారునికి తక్కువ ధర

ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, జనసేనపార్టీ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర యూరప్ ప్రాంతీయ సమన్వయకర్తగా ఎమ్మెల్యే ముత్తుముల సోదరుడు జగన్నాద్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర యూరప్ ప్రాంతీయ సమన్వయకర్తగా నియమితులైన జగన్నాథ ముత్తుముల (జగన్) రాష్ట్ర ప్రభుత్వానికి, నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముత్తుముల జగన్నాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు రవికుమార్ వేమూరు, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి శ్రీనివాస్ కొండపల్లి, సీఈఓ కృష్ణమోహన్‌కి తన పై ఉంచిన అపారమైన నమ్మకానికి, వారు అందించిన మద్దతుకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను అని పేర్కొన్నారు. ఉత్తర యూరప్ ప్రాంతీయ సమన్వయకర్తగా లభించిన ఈ గౌరవాన్ని పూర్తి బాధ్యతాయుతంగా, నిబద్ధతతో స్వీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయ ప్రవాసులతో మరింత అర్థవంతమైన బంధాలను పెంపొందించడం అనే ప్రభుత్వ ఆశయ సాధనలో భాగస్వామి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నిష్కపటత్వంతో, చిత్తశుద్ధితో, శ్రేష్ఠతతో సేవ చేయడానికి తాను నిరంతరం కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ నాయకత్వం తన పై ఉంచిన నమ్మకాన్ని, అంచనాలను నిలబెట్టుకునేందుకు శ్రమిస్తానని ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## బాలల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌తో పాటు హెల్ప్‌లైన్ నంబర్ల పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 7)

బాలల రక్షణ, భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్, పారా లీగల్ వాలంటీర్ మంద్రు రమేష్ బాబు అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి మండల పరిధిలోని తుమ్మగుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాలల రక్షణ చట్టాలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని, తమకు అసౌకర్యంగా అనిపించే పరిస్థితులను ధైర్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులు, రక్షణ కోసం చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని, వాటిపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అదే విధంగా అత్యవసర పరిస్థితుల్లో 1098, 112, 100, 181, 15100 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చని విద్యార్థులకు వివరించారు. అవసరమైన సమయంలో సరైన సహాయం పొందేందుకు హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఐ వెంకటస్వామిరెడ్డి మాట్లాడుతూ బాలల భద్రత కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశం

### కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ విక్టోరియా రాణి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 7)

మండలంలోని గుండ్ల సముద్రం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమమునకు సూపర్వైజర్ విక్టోరియా రాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు అమృతం కన్నా మిన్న అని పుట్టిన గంటలోపే ముర్రుపాలను పట్టించాలి అవగాహన కల్పించారు. ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలన్నారు. ఆరు నెలలు నిండినప్పటినుంచి అనుబంధ పోషకాహారం మొదలుపెట్టి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని కోరారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లిపాలు తాగిన బిడ్డకు ఐక్యూ లెవెల్స్ ఎక్కువగా ఉంటాయని తల్లిపాలనే ఇస్తూ డబ్బా పాలను వాడకూడదు అని డబ్బా పాలవల్ల అనారోగ్యాలతో పాటు డబ్బు ఖర్చు శ్రమ కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లిపాల వల్ల ఖర్చు ఉండదని అంతేకాకుండా పనికి వెళ్లే మహిళలు కూడా బిడ్డకు పాలను పిండి పెట్టి 6 గంటల వరకు ఉపయోగించుకోవచ్చన్నారు. పిల్లలకిచ్చే అనుబంధ పోషకాహారంలో కారం ఉప్పు నూనె తీపి తక్కువగా ఉపయోగించి పెట్టాలని జంక్ ఫుడ్స్,పెట్టకూడదని తెలియజేశారు. డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, హెచ్ఎం బాబురావు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 7)
'నేతన్న సేవలో' కార్యక్రమంలో పాల్గొనేందుకు చీరాలకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు



ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఘన స్వాగతం పలికారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం వద్దకు వెళ్లిన ఏలూరి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరిని ఆప్యాయంగా పలకరించారు. పర్చూరు నియోజకవర్గంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా వివరించారు.

సభా ఏర్పాట్ల పరిశీలన....

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణంలో ఏర్పాట్లను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, సవిత, ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు ఎం.ఎం. కొండయ్య, నరేంద్రవర్మ, నక్కా ఆనందబాబు తదితరులు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సలగల రాజశేఖరబాబు, నక్కల రాఘవ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో చర్యలు చేపట్టారు.

## ప్రజావేదికలో ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే దామచర్ల దృష్టి 55 అర్జీల స్వీకరణ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజావేదిక కార్యక్రమంలో మొత్తం 55 అర్జీలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# సమాజంలో స్త్రీ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత మనందరి బాధ్యత





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 7)
సమాజంలో స్త్రీ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత మనందరి భాధ్యత అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మానవత అధ్యక్షులు మువ్వల పార్థసారధి అన్నారు. శుక్రవారం ఉదయం పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్ లోని బస్ షెల్టర్ నందు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పొదిలి వారి సౌజన్యంతో తల్లి తన పిల్లలకు పాలిచ్చు గదిని అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ప్రయాణాలలో వున్న తల్లులకు చంటి బిడ్డలకు పాలిచ్చుటకు ఎక్కడ కూడ సరైన వసతి లేదనేది చెప్పకనే చెప్పే వాస్తవం. బహిరంగ ప్రదేశాలలో ఏ తల్లి అయిన తన బిడ్డలకు పాలు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు పడటాన్ని మనం చాలా ప్రాంతాల్లో చూస్తూ ఉంటాం. ఇటువంటి స్త్రీలకు వారి గౌరవానికి భంగం కలిగించే అనాగరిక చర్యల వలన మనం ఓ పాతికెళ్ళు ప్రపంచ దేశాల కంటే వెనకబడ్డామనేది వాస్తవం. ఇలాంటి చర్యలను అరికట్టడానికి స్త్రీ యొక్క గౌరవాన్ని కాపాడటానికి నేడు ఐసిడిఎస్ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో తల్లి తన పిల్లలకు పాలిచ్చు గదిని ఏర్పాటు చేయాలనేటువంటి దృఢ సంకల్పంతో పొదిలిలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలలో దూసుకుపోతున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు సంస్థ యొక్క జిల్లా అధ్యక్షులు అయినటువంటి మువ్వల పార్థసారధిని సంప్రదించగా తక్షణమే స్పందించిన ఆయన ఒకే ఒక్కరోజు అనగా రాత్రికి రాత్రి అతి సుందరంగా, అద్భుతంగా రాష్ట్రానికే తలమానికంగా ఉండేలా ఒక మోడల్ ను రూపొందించి తల్లి తన పిల్లలకు పాలిచ్చు గదిని తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ అధికారులు మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యులు అంగన్వాడీ కార్యకర్తల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొదిలి మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల పట్ల వారు ఆకర్షితులై తాను కూడా మానవత సభ్యత్వం తీసుకొని తనకు తెలిసిన వారందరి చేత కూడా సభ్యత్వం చేయిస్తానని హామీ ఇచ్చి మరి సభ్యులుగా చేరారు.అనంతరం సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ అడగ్గానే వెంటనే స్పందించి ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు పార్థసారథికీ మానవత సంస్థ కు ధన్యవాదాలు తెలియజేశారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి మండల కార్యదర్శి చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు పొదిలి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఇలాంటి గదిని తన సొంత నిధులతో నిర్మిస్తానని వారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాటూరి వెంకటనారాయణ బాబు, కన్వీనర్ సుబ్బారెడ్డి, అధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, కోశాధికారి బండి అశోక్, ఉపాధ్యక్షుడు భూమ సుమంత్, వరికుంట్ల వినోద్ రాజ్, నగేష్ మహిళా విభాగం అధ్యక్షురాలు కిరణ్మయి, వినుకొండ శ్యామల, మచ్చ నారాయణమ్మ, యక్కలి శేషగిరిరావు,మేడ నరసింహారావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ గురుస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని అంగన్వాడి, సావిత్రి, అంగన్వాడీ నాయకురాలు శోభ, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

### పేకాట ఆడుతున్న స్థావరం పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

### 4 గురు అరెస్ట్, రూ.12,200 నగదు, 4 సెల్ ఫోన్లు, 2 మోటార్ సైకిల్ స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)



ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేరెడ్డి పాలెంపంచాయతీ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం సమయంలో పేకాట స్థావరం పై టాస్క్‌ఫోర్స్ ఇంచార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ జెత్యానాయక్, ఎ ఎస్ఐ షేక్ మహబూబ్ బాషా వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 4గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.12,200 నగదు, 4 మొబైల్ ఫోన్లును స్వాధీనం చేసుకున్నారు. వారి పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం టంగుటూరు పోలీస్ స్టేషన్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## ఎన్సీఈఆర్టీ నిర్వహించిన అఖిలభారత ఎడ్యుకేషన్ ఎంట్రెన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 7)
టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కందుకూరుకు చెందిన విద్యార్థులు మరొకసారి అఖిల భారత స్థాయి పరీక్షల్లో విజయం సాధించారు. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ కౌన్సిల్ బిఈడి ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బిఎ స్పెషల్ ఇంగ్లీష్ విద్యార్థులు కె శివకుమార్, ఆర్ మహేష్ అత్యున్నత ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించారు. కె శివకుమార్, ఓబీసీ కేటగిరీలో జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో మొత్తం మీద నాలుగో ర్యాంకు, జాతీయ స్థాయిలో 93వ ర్యాంకు సాధించడం జరిగింది. ఆర్ మహేష్, ఎస్సీ కేటగిరీలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు, మొత్తం మీద రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 146 ర్యాంకు సాధించడం జరిగింది. జాతీయస్థాయి పరీక్షలో గ్రామీణ ప్రాంతమైన కందుకూరు విద్యార్థులు, అది కూడా కేవలం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు పోటీపడి మెరుగైన ర్యాంకులు సాధించడం ఎంతో సంతోష దాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలియజేశారు. ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఈ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా తమ కళాశాలకు చెందిన బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థిని ఎస్‌కే సైదాబీ, పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఎంకామ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంకు సాధించిందని, ఆ విద్యార్థిని కూడా కళాశాల అభినందిస్తుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు, పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులను అక్కున చేర్చుకొని వారిలో ఉన్న ప్రతిభను వెతికి తీసి, వారి భవిష్యత్తుకి బంగారు బాట వేసే విధంగా విద్యా బోధన చేస్తుందని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేశారు. తమ దగ్గర ఉన్న అనుభవం కలిగిన, ఎంతో జ్ఞానవంతులైన అధ్యాపక బృందం యొక్క కృషి వలన విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, విద్యాబోధన అందించగలుగుతున్నామని, ప్రిన్సిపాల్ తెలియజేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.










## 48 చోరీ కేసు ఛేదన ముద్దాయిల అరెస్టు, చోరీ సొత్తు రికవరీ

### మీడియా సమావేశంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, ఆగస్టు 7)
దొంగతనాలకు అలవాటు పడిన తల్లి కూతుళ్ళు, వారికి సహకరిస్తున్న తమ్ముడు గతంలో కంభంలో దొంగతనం కేసులో అరెస్ట్ అయినప్పటికీ వైఖరి మార్చుకొని వైనం కంభం గ్రామం, మండలంలోని నెహ్రూ నగర్ 9వ లైన్‌లో గల ఇంట్లో, దొంగతనం చేసి 80 గ్రాముల బంగారు నగలను మహిళా నేరస్తులు దొంగలించారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ యు నాగరాజు తెలిపారు. రెండు రోజులలో నేరాన్ని చేదించి 10 లక్షల విలువ చేసే 72 గ్రాముల బంగారు నగలను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇటివల కంభం మండలం నెహ్రూనగర్ 9వ లైన్‌లో ఒక ఇంటిలో జరిగిన దొంగతనం కేసులో మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం ఓఎస్డీ నవజ్యోత్‌మిశ్రా, ఎస్‌డీపీవో నాగరాజు పర్యవేక్షణలో కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం ఎస్ఐ శివ క్రిష్ణరెడ్డి, వారి సిబ్బంది కలిసి దర్యాప్తు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సీసీ కెమెరాల సహాయంతో ముద్దాయిలను గుర్తించి, ఈ కేసును చేదించి పై ముద్దాయిలను దోర్నాల బస్టాండ్ సెంటర్‌లో ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 72 గ్రాముల బంగారు నగలను రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో సయ్యద్ ఖరీమూన్, సయ్యద్ ఖాసింబి, షేక్ నాగూర్ వలి, అనుమల వీరయ్య లను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసులను త్వరగా ఛేదించడంలో ముద్దాయిలను చాకచక్యంగా అరెస్ట్ చేయడంలో దొంగిలించిన సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన కంభం ఎస్ఐ శివ కృష్ణారెడ్డిని వారి సిబ్బంది, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, రంగస్వామి, పీరయ్య, మహిళా కానిస్టేబుల్ క్రిష్ణవేణిలను మార్కాపురం జిల్లా ఎస్పీ అభినందించారు.

## హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించండి భారతీయ జనతా పార్టీ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 7)
భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సూచనలతో గత కొంత కాలం నుండి జరుగుతున్నటువంటి జనతా వారధి కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలో నెహ్రూ నగర్‌లో హిందూ స్మశాన వాటిక వల్ల ఇబ్బందులను మాచర్ల పట్టణ తాసిల్దార్‌కి తెలియజేసి, హిందూ స్మశాన వాటికకు త్వరలో స్థలం కేటాయించవలసిందిగా అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి, జనతా వారధి పల్నాడు జిల్లా కో కన్వీనర్ గంజర్ల ఆదిలక్ష్మి, మాచర్ల అసెంబ్లీ ఎస్ఐఆర్ బిఎల్ఏ 1 గుమ్మడి నాసరయ్య, మాచర్ల అసెంబ్లీ ఎస్ఐఆర్ బిఎల్ఏ కన్వీనర్ పాల్గొన్నారు.

# పెట్టుబడి తక్కువగా ఉండి రాబడి ఎక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

## జిల్లా కలెక్టర్ పి రాజబాబు





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 7)
మండలంలోని శుక్రవారం ఉదయం నటరాజు కళాక్షేత్రం ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ జిల్లాలో ఎల్ నినో ప్రభావం ఉన్నందున రైతులు నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా ఉండే పంటలను వేసుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించేందుకే రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా కూడా నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి మరల్చి తద్వారా భూసారాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ అధికారులు ఇంటింటికి తిరిగి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందించి ఏ ఏ పంటలు వేసుకోవాలో తెలియజేయడం జరుగుతుందన్నారు. వాతావరణానికి అనుగుణంగా రెగ్యులర్ పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. సముద్రంపై ఉష్ణోగ్రతల తారతమ్యం వల్ల మేఘాలు వచ్చినప్పటికీ వర్షాలు సకాలంలో ఉండవని దానిని దృష్టికి లభించుకొని రైతులు పంటలు వేసుకోవాలన్నారు. రైతులు ఒకరికొకరు పరస్పరం మాట్లాడుకుని అవగాహన పెంపొందించుకొని వ్యవసాయ అధికారులు సూచించిన పంటలను వేసుకోవాలన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల పశుగ్రాసం కొరత ఏర్పడుతుందని దానిని ఎదిరించే విధంగా పశువులను సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ యంత్రాంగం పరస్పరం కలిసి పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించే విధంగా పంటలు వేసుకోవాలన్నారు. ప్రభుత్వం అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఎన్ నినో ప్రభావం జిల్లా పై ఉందని సముద్రంలో ఏర్పడిన వాతావరణ మార్పుల వల్ల సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుందన్నారు. వర్షా భావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల పాసుగ్రాసం కొరత ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ వర్షా భావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటినిఅవసరం తక్కువగా పంటలను వాడాలన్నారు. ఉదాహరణకు కంది మొక్కజొన్న వంటి చిరు దాన్యా పంటలను వేసుకోవాలని ఆయన సూచించారు. తక్కువ కాలంలో పంటలు చేతికి అంది వచ్చే పంటలు వైపు రైతులు మొగ్గు చూపాలని.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పిఎండిఎస్ విత్తనాలు అందించడంతోపాటు గోడపత్రికను జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఆవిష్కరించారు.



# ఏబిఎం పాలెంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, కంభం ఆగస్టు 7)
మండలంలోని ఏబీఎం పాలెం అంగన్వాడీ కేంద్రం కోడ్ నెం.73 నందు శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సచివాలయం 3 కార్యదర్శి రవికుమార్, విఆర్వో పురుషోత్తం, ఏఎన్ఎం నాగమణి, ఆశ వర్కర్ జ్యోతి, ఆయా కేజీయా పిల్లల తల్లులు, బాలింతలు, తదితరులు హాజరైన సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త జస్వంతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారమని, పుట్టిన వెంటనే 1 గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. 6 నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని సూచించారు శిసుసంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు మేరకు ఏబీఎం పాలెంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నావారందరికీ అంగన్వాడీ టీచర్ జస్వంతి కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవం

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

## జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన కళావైభవానికి చేనేత రంగం ప్రతీక అని కొనియాడారు. స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో చేనేత కళను పరిరక్షించుకోవడంతో పాటు, చేనేత కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలిచి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,210 మంది చేనేత కార్మికులు ఉన్నారని, 12 చేనేత సహకార సంఘాలు విస్తరించి ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ప్రధానంగా రూపుదిద్దుకునే జాకార్డ్ డిజైన్ చీరలు, సెమీ గద్వాల్ చీరలు, లుంగీలు, డ్రెస్ మెటీరియల్స్ మరియు షర్టింగ్ వస్త్రాలకు మార్కెట్‌లో మంచి ఆదరణ ఉందన్నారు. ప్రభుత్వం చేనేత రంగానికి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వృద్ధాప్యంలో ఉన్న చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు 'ఎన్‌టిఆర్ భరోసా' పథకం కింద వయోపరిమితిని 65 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు ప్రభుత్వం తగ్గించ్చిందని తెలిపారు. దీని ద్వారా జిల్లాలో ప్రస్తుతం 920 మంది చేనేత కార్మికులకు ప్రతినెల రూ.4,000 చొప్పున పింఛను అందుతోందని ఆయన వివరించారు. అలాగే, నేతన్నలు స్వయం సమృద్ధి సాధించేందుకు 'చేనేత ముద్రా యోజన' ద్వారా బ్యాంకుల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మార్చి 2026 నాటికి 13 దరఖాస్తులకు రూ.13 లక్షల రుణాలు మంజూరు కాగా, రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి 15 ముద్రా రుణాలు లక్ష్యంగా ఉందన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఏప్రిల్ 1, 2026 నుండి సమర్థవంతంగా అమలు చేస్తోందని డిఆర్‌ఓ తెలిపారు. ఈ పథకం కింద చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తుండగా, జిల్లాలో 531 మంది చేనేత కార్మికులు, 3 పవర్ లూమ్ యూనిట్లు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. అంతే గాక ఈ 12వ జాతీయ చేనేత దినోత్సవం రోజున ప్రభుత్వం నూతనంగా 'నేతన్న సేవలో' పథకానికి శ్రీకారం చుట్టిందని, అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి రూ. 25,000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందని తెలిపారు. ఒంగోలు, ఎస్ఎన్‌పాడు, అద్దంకి, కందుకూరు, కొండేపి, తదితర నియోజకవర్గాల్లోని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల ద్వారా గుర్తించిన 891 మంది అర్హులలో ఇప్పటికే 865 మందికి పైగా లబ్ధిదారులకు ఈ ఆర్థిక ప్రయోజనం చేరుతోందని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నల శ్రమకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులను సత్కరించారు. ఈ వేడుకల్లో పలువురు ప్రభుత్వ అధికారులు, వివిధ చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# జనతా వారధి కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)
పట్టణంలో గిద్దలూరు టౌన్ అధ్యక్షుడు అబ్బిశెట్టి ఉదయ శంకర్ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మునిసిపల్ కమిషనర్ రమణ బాబుని కలవడం జరిగింది. ముఖ్యంగా గిద్దలూరు మునిసిపాలిటీలోని వార్డులలో తాగునీటి సమస్య గురించి చర్చించడం జరిగింది. అలాగే మరికొన్ని ప్రజల సమస్యలను సార్ గారు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అందుకు మునిసిపల్ కమిషనర్ రమణ బాబు సానుకూలంగా స్పందించి జనతా వారధి లేవనెత్తిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ జేవీ నారాయణ, గిద్దలూరు టౌన్ అధ్యక్షుడు అబ్బిశెట్టి ఉదయ శంకర్, జిల్లా కార్యదర్శి ముప్పూరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, చొప్పరపు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా పుల్లయ్య, బిజెపి నాయకులు రామకృష్ణ, శివాపురం రవి, మండల ఓబీసీ నాయకులు కొప్పుల నరసింహులు, టౌన్ ఓబీసీ నాయకులు జనార్ధన్, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎన్ వీర చక్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ

## నూతన కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్షుడిగా షేక్ షేక్ సైదా,

## ప్రధాన కార్యదర్శిగా పాలపర్తి విజేష్ రాజ్

## 23 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)
ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి శుక్రవారం ప్రకటించారు. మొత్తం 23 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్ సైదా, ప్రధాన కార్యదర్శిగా (సంస్థాగత) పాలపర్తి విజేష్ రాజ్, అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా వివిధ అసెంబ్లీ నియోజకవర్గా లకు చెందిన పలువురు సీనియర్ నాయకులను ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించారు. ఉపాధ్యక్షులుగా గోరంట్ల కోటేశ్వరరావు (దర్శి), షేక్ రసూల్ ( ఒంగోలు), కాకర్లపూడి వేణు రాజు (కొండేపి), పిల్లి వెంకటేశ్వర్‌రెడ్డి (కనిగిరి), తాతా శ్రీనివాసరావు (ఒంగోలు), నారు తిరుమల నాయుడు (గిద్దలూరు), టీ బుజ్జి (పౌలు) (ఒంగోలు), ప్రధాన కార్యదర్శులుగా పాలపర్తి విజేష్ రాజ్ (సంస్థగత) (వైపాలెం), ఇరిగినేని వెంకట నరసయ్య (కనిగిరి), షేక్ రహోఫ్ (ఒంగోలు), పయనం మధు (కొండేపి), షేక్ సుభాని (మార్కాపురం), పాలంకరెడ్డి (ఎర్రగొండపాలెం), ఎన్‌వి ప్రసాద్ (కనిగిరి), ఎం జాకబ్ (ఒంగోలు), కార్యదర్శులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు (కొండేపి), వేల్పుల రాజశేఖర్ (కనిగిరి), షేక్ మతిన్‌భాష (గిద్దలూరు), మరియమ్మ (ఎర్రగొండపాలెం), జీవయ్య (మార్కాపురం), షేక్ అబ్దుల్ గఫార్ (ఎర్రగొండపాలెం) లను నియమిస్తూ ఏపీసిసి చీఫ్ వైయస్ షర్మిలరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ 23 మంది పార్టీ సీరియల్ నాయకులతో నూతన కార్యవర్గాన్ని పార్టీ అధిష్టానం, ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ, వైఎస్ షర్మిలరెడ్డి, కేసి వేణుగోపాల్, వంశీ చందర్‌రెడ్డి, గణేష్ కుమార్ యాదవ్, షేక్ మస్తాన్‌వలి, తదితర పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో కొత్త టీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార ప్రధాన ప్రతిపక్షాలకు దీటుగా అభ్యర్ధులను బరిలో నిలుపుతామని సైదా అన్నారు.

# వైసిపి బిసిసెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా పిఎల్పి యాదవ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 7)
బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న పిఎల్‌పి యాదవ్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ ఎట్టకేలకు పార్టీలో పెద్ద పీట వేసింది. వైసిపి స్టేట్ బిసి సెల్ జనరల్ సెక్రటరీగా పిఎల్‌పి యాదవ్‌ను నియమిస్తూ ఆ పార్టీ గురువారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. ఎన్‌ఎస్‌యు ఐ విద్యార్థి సంఘం నాయకునిగా, యువజన కాంగ్రెస్ లోనూ, అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పిఎల్‌పి యాదవ్ అదే పార్టీలో కొనసాగుతూ చురుకైన పాత్ర పోషించారు. ఈయన మంచి వక్తగా పార్టీలోనూ,ప్రజల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బిసి సెల్ జనరల్ సెక్రటరీగా పి ఎల్‌పీ యాదవ్ నియామకం పట్ల ఆ పార్టీ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షశీషేర్ ఆలీబెగ్, ఆ పార్టీ ఇంటలేక్చువల్ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేడా బద్రీనాథ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సిహెచ్ బాల మురళి క్రిష్ణ, డాక్టర్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ మక్బూల్ భాష, నియోజక వర్గ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు బొగ్గరపు శేషయ్య, ప్రముఖ సామాజిక ఉద్యమ కారులు ఎస్ కె నజీర్ అహమ్మద్ మరియు బిసి సంఘం అధ్యక్షుడు ఇ.రంగస్వామి గౌడ్, పలు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తనను బిసి సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే నియోజక వర్గ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, ముఖ్య నాయకులకు పిఎల్‌పి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## గుడ్లూరు పిహెచ్‌సిలో తల్లిపాల వారోత్సవ ముగింపు కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)

తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి ఆధ్వర్యంలో గుడ్లూరు పిహెచ్ సి లో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య రెడ్డి మాట్లాడుతూ తల్లి పాలు ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి కలిగే ప్రయోజనాల గురించి, బిడ్డకు కలిగే ప్రయోజనాలు గురించి ఇవ్వకపోవడం వలన జరిగే నష్టాలు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలలో ఉండే ఔషధ గుణాలు గురించి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి అట్లానే వాళ్ళు ఎటువంటి పరిస్థితుల్లో అయినా సరే ఉద్యోగానికి వెళ్లే వాళ్ళైనా సరే బిడ్డలకి తల్లిపాలు తల్లిపాలు తాపించవచ్చు సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంతృప్తిని ప్రోత్సహిద్దాం. అదే దిశగా ఫలితాలు ఇచ్చుచున్న కార్యక్రమాల్ని మరింత బరోపేతం చేయడంలో భాగంగా ఈ వారోత్సవాన్ని జరపటమైనది. ఈ తల్లిపాల వల్ల ప్రయోజనాలలో ముఖ్యంగా శిశువుకి రోగనిరోధక శక్తి పెంపుగా ఉంటది. మెదడు ఎదుగుదల, జీర్ణక్రియ మెరుగుగా ఉంటుంది. గర్భాశయ సంకోచ మెరుగుదల తల్లి ఆరోగ్యం సక్రమంగా ఉంటది. గర్భసంచి, గర్భ కోసం క్యాన్సర్లు కూడా రాకుండా చేస్తుంది. కుటుంబానికి ఆరోగ్యవంతమైన శిశువు తర్వాత సమయం ఆదా కూడా చేయవచ్చు. సంతోషకరమైన కుటుంబాన్ని మనం అలవర్చుకోవచ్చు. సమాజానికి ప్రయోజనాలకు వచ్చేసరికి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది జాతీయ అభివృద్ధి దోహదం సుస్థిర భవిష్యత్తుని మనము ఈ తల్లిపాల ద్వారా సాధించుకోవచ్చని తల్లులకి తెలియజేయడమైనది. అంతేకాకుండా గర్భవతులకు శ్రీమంతాలు కూడా చేయడం జరిగింది. తల్లిపాల ప్రాముఖ్యత ముందు గర్భవతి దగ్గరనుంచి ఆ తల్లికి తల్లిపాల గురించి వివరించి తల్లిపాల గురించి, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి కూడా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రమ్యరెడ్డి, సిహెచ్ఓ సుబ్బారావు, బాలింతలు తల్లులు, సూపర్వైజర్ ఎమ్ నాగలక్ష్మి ,అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు అందరూ పాల్గొన్నారు.

## పాటిబండ్ల వరమ్మ కు ఘన నివాళులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాటిబండ్ల మాల్యాద్రి నాయుడు తల్లి స్వర్గీయ పాటిబండ్ల వరమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం లింగసముద్రం మండలం విఆర్ కోట గ్రామంలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ పాటిబండ్ల వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను, కుటుంబ విలువలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదాము, కరేడు టిడిపి నాయకులు సుంకర చెంచురామిరెడ్డి, అలగాయ పాలెం టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, గుమ్మడి శ్రీనివాసులు, ఉలవపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్, రేషన్ డీలర్ పున్నేపల్లి శ్రీనివాసులు, గ్రామ నాయకులు కరేటి గోపాల్, కరేటి ఏలియా, తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయం

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

### అర్ధవీడులో విజయవంతంగా ముగిసిన ఒక నెల–ఒక నియోజకవర్గం–నాలుగు పర్యటనల కార్యక్రమం

### ప్రజల నుండి 235 వినతులు స్వీకరణ

### క్షేత్రస్థాయిలో అర్జీల స్వీకరణ, పరిశీలన గావించిన జిల్లా కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 7)

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వేగవంతంగా చేరవేస్తూ, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం అర్ధవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 'ఒక నెల–ఒక నియోజకవర్గం–నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డిలతో కలిసి అర్ధవీడు మండలం, గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అధికారులు ఎటువంటి అలసత్వం వహించకూడదని, అందిన ప్రతి అర్జీని నిర్దేశిత సమయానుకూలంగా, ప్రాధాన్యత క్రమంలో క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికే ఈ ప్రత్యేక పర్యటనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 235 వినతులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 160 అర్జీలు, ఇతర శాఖలకు (నాన్–రెవెన్యూ) సంబంధించి 75 అర్జీలు నమోదైనట్లు వెల్లడించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు బదిలీ చేసి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా స్థాయి అన్ని శాఖల అధిపతులు, గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, మండలాభివృద్ధి అధికారులు, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10న జైల్ భరో

## సిఐటియు, ఎఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

(షణ్ముఖవెలుగు, కందుకూరు, ఆగస్టు 7)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ భరో జయప్రదం చేయాలని, మన రాష్ట్రంలో నియోజకవర్గ కేంద్రాలలో ఈ సందర్భంగా రాస్తారోకోలు నిర్వహించాలన్న పిలుపు లో భాగంగా,ఈ రాస్తారోకో ను కందుకూరు పట్టణంలో నిర్వహించాలని సిఐటియు, ఏఐటియుసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈరోజు దాచూరి.రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘాల నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఏ. గౌస్, ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షులు బూసి సురేష్ బాబు మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు వలన ప్రజలందరి జీవనంపై ప్రతికూల ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఈ విధానాలపై ఐక్యంగా గళమెత్తాలని నిర్ణయించాయి. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 31 వేలు ఇవ్వాలని, అంగన్వాడి, ఆశా,మిడ్డే మిల్స్, వివో ఏ, స్కూల్ స్వీపర్స్, పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, భవన నిర్మాణ, ఆటో, పి టి పి, ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చుపై అదనంగా 50% కలిపి మద్దతు ధర చెల్లించాలని, పొగాకు రైతులను ఆదుకోవాలని, హామీ పనులను 200 రోజుల కల్పించి, రోజుకు 700 కనీస వేతనం ఇవ్వాలని, పట్టణాలలో ఉపాధి హామీ పనులను కల్పించాలని, దళితులకు స్మశాన స్థలాలను కేటాయించి, స్మశాన వాటికలో నిర్మించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కార్పొరేట్ల కోసం రైతుల నుండి చేస్తున్న బలవంతపు సేకరణ ను ఆపాలని, ఐరన్ ఓర్ ను కార్పొరేట్లకు అప్పచెప్పలనే ప్రతిపాదనను ఉపసంహరించాలని తదితర డిమాండ్లతో ఆగస్టు 10న ఉదయం 10 గంటలకు కందుకూరులో జరిగే రాస్తారోకో కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి, పట్టణంలో అన్ని వార్డుల నుండి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు హాజరుకావాలని నాయకులు కోరారు. ఈ మీడియా సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, సిఐటియు వలేటివారిపాలెం మండల కో కన్వీనర్ ఎస్‌డి గౌస్ బాషా, ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, కందుకూరు నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు ఉప్పుటూరి మాధవరావు, జమ్మలమడుగు రవి, చిన్న బ్రహ్మయ్య, కొచ్చర్ల మురలీకృష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు మండల నాయకులు డిఎం రాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# వంగపాడు గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలోకి 32 కుటుంబాల చేరిక

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 7)



కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన మండల, గ్రామ పార్టీ నాయకుల సహకారంతో కనిగిరి మండలం వంగపాడు గ్రామానికి చెందిన 32 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని విశ్వసించి పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గిద్దలూరు హైస్కూల్ ప్లస్‌ను విజిట్ చేసిన ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 7)

గిద్దలూరు పట్టణంలోని హై స్కూల్ ప్లస్‌లో శుక్రవారం మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు విజిట్ చేశారు. హై స్కూల్‌ప్లస్‌లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ ను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు మిషన్ మార్చి ప్రోగ్రాం నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఇటీవల జరిగిన యూనిట్1 గురించి అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్, లీప్ యాప్, విద్యాశక్తి, మిషన్ మార్చి కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు తెలియజేశారు. ఈ కళాశాలలో ఇటీవల నిర్వహించిన హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించి ఎన్‌సిసి అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ మార్కులు సాధించేల కృషి చేయాలని సూచించారు. హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ సిద్దేశ్వరశర్మ కళాశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ సిద్దేశ్వరశర్మ, బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి గిరిధర్‌శర్మ, మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రసూల్, కళాశాల సిబ్బంది బాల గురవయ్య, స్వామి కుమార్, విజయరాజు, మొర్రి పిచ్చయ్య, సగీర్, శ్రీరామిరెడ్డి, పీరయ్య, శోభారాణి, బీబి పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు. అనంతరం మార్కాపురం డివిజన్‌కు నూతన ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులును పూలమాల, శాలువతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లిపాల వారోత్సవాలు ముగింపు దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 7)

తల్లిపాల వారోత్సవాలు ముగింపు దినోత్సవాన్ని ఈరోజు కనిగిరి ప్రాజెక్ట్ కనిగిరి సెక్టార్ లోని 2వార్డ్ అంగన్వాడీ సెంటర్లో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంనకు సీడీపీఓ సరోజిని హాజరై పుట్టిన గంటలోపు బిడ్డ కు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల కేవలం తల్లిపాలు ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం మొదలుపెట్టాలని తెలియచేసారు.బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ లాంటి భయంకరమైన జబ్బుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని, పబ్లిక్ ప్రదేశాలలో కూడా తల్లిపాలు ఇవ్వడానికి అనుకూలముగా పభుత్వం వారు ఫీడింగ్ రూమ్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలియచేసారు. ఈ కార్యక్రమానికి సూపర్వైసర్ సుమతి, అంగన్వాడీ వర్కర్స్ రజని, మల్లేశ్వరి, వెంకటరత్నం, అనురాధ, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్, గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరు పై ప్రజల్లో విశ్వాసం

# 'రెండేళ్ళ నమ్మకం' తో ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 7)**

గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. 2 ఏళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్చూరు మండలం నాగులపాలెంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.

**ప్రతి ఇంటికీ పథకాలు...**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేయడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను ప్రజలకు వివరించారు. గత రెండేళ్లలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు.

**సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...**

తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా రుణాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు తదితర పథకాల గురించి ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు వివరించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.

**విలేజ్ హెల్త్ క్లినిక్ పనుల పరిశీలన**

నాగులపాలెంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ పనులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. భవన నిర్మాణ పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా క్లినిక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**బరియల్ గ్రౌండ్ ప్రహరీ పనుల పరిశీలన...**

అనంతరం గ్రామంలోని బరియల్ గ్రౌండ్ ప్రహరీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**ప్రజలతో మమేకం...**

'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం నాయకులు ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, మనం హరిబాబు, రామయ్య, మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, కారుమంచి కృష్ణ, కొల్లా నరేంద్ర కుమార్, దాసి సుధారాణి కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మరణించిన మాజీ ఉపసర్పంచ్ సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

---

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా

### ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్ రాధా






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)**

ప్రపంచ తల్లిపాల వారోత్సవం (ఆగస్టు 1-7) సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ ఎస్ రాధా మాట్లాడుతూ తల్లిపాలు ప్రతి శిశువు జన్మ హక్కు అని, ప్రతి తల్లి ఆ హక్కును తన బిడ్డకు అందించాలి అని తెలియజేశారు. ప్రసవానంతరం పుట్టిన శిశువులకు తల్లిపాలు ఇవ్వడం వలన అవి శిశువుకు టీకా ల పనిచేసి అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. బిడ్డ రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా, ఎదుగుదల మరింత మెరుగ్గా ఉంటుందని తెలియజేశారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుతుందని అధిక రక్తస్రావం తగ్గుతుందని రొమ్ము క్యాన్సర్ అండాశ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా శరీర బరువు సహజంగా నియంత్రణలోకి వస్తుందని తెలియజేశారు. తల్లి బిడ్డల మధ్య భావోద్వేగ అను బంధాన్ని బలపరచడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. శిశువుకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో నీరు, తేనె ,గ్లూకోజ్ లేదా ఇతర ఆహారం అవసరం లేదు అని అన్నారు. ఆరు నెలల తర్వాత పోషకాహారం ప్రారంభించినప్పటికీ రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లి పాలను కొనసాగిస్తే పిల్లలు ఎదుగుదల మరింత మెరుగ్గా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పోకూరి శ్రీనివాస్, గైనకాలజీ అసిస్టెంట్ డాక్టర్ రహమతున్నీసా, జనరల్ మేనేజర్ బి ఆనంద్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ జేవియర్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేదీ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఒంగోలులోని సెయింట్ జేవియర్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ ఏ. సత్యానంద్ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాముఖ్యత, మొక్కల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా విద్యార్థులకు సాధారణ న్యాయ అంశాలు మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల హక్కులు, బాధ్యతలు, బాలల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం తదితర అంశాలను వివరించారు. అలాగే గిరిజనుల హక్కులు, వారి రాజ్యాంగపరమైన రక్షణలు, గిరిజనుల భూమి మరియు జీవనోపాధికి సంబంధించిన హక్కులు, విద్యా, సామాజిక సంక్షేమ హక్కులు, వివక్షకు గురికాకుండా చట్టపరంగా లభించే రక్షణలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకుని, ఇతరుల హక్కులను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమల కిషోర్‌బాబు, పాఠశాల కరస్పాండెంట్ సుందరి సిస్టర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ, అధ్యాపకేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడంతో పాటు న్యాయ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

## మధ్యవర్తిత్వ ప్రక్రియ పై న్యాయమూర్తి వి శ్రీ ప్రత్యూష నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ

### సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలతో నిర్వహణ

### కేసులు సామరస్యంగా పరిష్కరించుకోవాలని పిలుపు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 7)**

కోర్టు కేసులను ఇరుపక్షాల ఒప్పందంతో సామరస్య పూర్వక వాతావరణంలో త్వరగా పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఎంతో సులువైన మార్గమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వి శ్రీ ప్రత్యూష తెలిపారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టుల ప్రత్యేక ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం పొదిలి పట్టణంలో న్యాయవాదులతో కలిసి మధ్యవర్తిత్వ ప్రోగ్రామ్ అవగాహన బైక్ ర్యాలీని ఆమె స్వయంగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొదిలి కోర్టు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. న్యాయమూర్తి ప్రత్యూష స్వయంగా న్యాయవాదులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలికంగా నలుగుతున్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరువర్గాలకు మేలు జరుగుతుందన్నారు. దీనివల్ల కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, సమయం, ధనం ఆదా అవుతాయని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పొదిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, లాయర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవ

**చల్లబసాయపల్లె వద్ద ఎస్ఆర్1 డ్యాం నుంచి చింతకుంట చెరువుకు నీటి విడుదల**

**పొలాలకు సాగునీరందించి, తాగునీటి ఎద్దడి తీర్చడమే లక్ష్యం**

**నీటి లభ్యత తక్కువగా ఉంది..**

**ప్రత్యామ్నాయ పంటలే శ్రేయస్కరం**

**రైతులకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ పిలుపు**



**(షణ్ముఖ వెలుగు, దువ్వూరు, ఆగస్టు 7)**

నియోజకవర్గంలోని రైతాంగ ప్రయోజనాలే ధ్యేయంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కీలక ముందడుగు వేశారు. దువ్వూరు మండలం చల్లబసాయపల్లె సమీపంలో ఉన్న ఎస్ఆర్ 1 డ్యాం నుంచి చింతకుంట చెరువుకు 100 క్యూసెక్కుల సాగునీటిని ఎమ్మెల్యే శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి అధికారికంగా విడుదల చేశారు. ఈ నీటి విడుదల ద్వారా ప్రాంతీయ చెరువులు నిండటంతో పాటు చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగి, రైతాంగానికి ఎంతో మేలు చేకూరనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడం, అంతర్జాతీయంగా 'ఎల్‌నినో' ప్రభావం వల్ల నీటి మూలాలు క్షీణించాయని వెల్లడించారు. క్లిష్టమైన నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా ఎక్కువ నీటి వినియోగం అయ్యే వరి వంటి పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ వాణిజ్య, ఆరుతడి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రతి ఒక్కరూ అత్యంత పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేస్తూ, చివరి ఆయకట్టు రైతుకు కూడా సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. చెరువులు, కాలువల ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు స్థానిక రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, తెలుగుదేశం-జనసేన-భాజపా కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఎమ్మెల్యే చొరవకు ధన్యవాదాలు తెలిపారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## మార్పు కావాలి-మార్పు సాధ్యం ఒంగోలులో సీపీఐ పాదయాత్రల ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)

సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం మార్పు కావాలి–మార్పు రావాలి ప్రచార పాదయాత్రలను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆగస్టు 6 నుంచి 15 వరకు జిల్లావ్యాప్తంగా పాదయాత్రలు, ప్రచార ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 17 నుంచి 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని, సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యల పై సీపీఐ నిరంతరం పోరాడుతుందని, ప్రజలందరూ ఈ ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)

మండలంలోని చాగల్లు గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఉలవపాడు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 80/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) సెక్షన్ 103(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, చాగల్లు గ్రామానికి చెందిన లినత్త అభిలాష్ (35)కు అదే గ్రామానికి చెందిన మెండ కోటయ్యతో గతంలో విభేదాలు ఉన్నాయి. ఈ కక్షను మనసులో పెట్టుకున్న నిందితుడు ఇటీవల ఉదయం సుమారు 7 గంటల సమయంలో చాగల్లు గ్రామ సెంటర్‌లో ఉప్పుటూరి రమణయ్య ఇంటి ముందు అరుగుపై కూర్చున్న మెండ కోటయ్యపై టెంకాయలు కొట్టే కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడి భార్య మెండ అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలవపాడు పోలీసులు హత్య కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడి ఆచూకీపై సమాచారం అందడంతో కందుకూరు సీఐ, ఉలవపాడు ఎస్ఐ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు మధ్యవర్తులతో కలిసి చాగల్లు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై నిందితుడిని శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు.

## నషా ముక్త్ యువ-వికసిత భారత్ నినాదంతో జిల్లాస్థాయి యువ క్రియేటివ్ పోటీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)



మై భారత్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ-ఫర్ వికసిత భారత్" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని క్విజ్ కళాశాలలో జిల్లాస్థాయి యువ క్రియేటివ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, వారి సృజనాత్మకతను వెలికితీయడం, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మై భారత్ ప్రకాశం జిల్లా యువజన అధికారి ఎ.వి. నరసింహ కుమార్ హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ ప్రతిభ, నైపుణ్యాలను సమాజాభివృద్ధికి వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. "నషా ముక్త్ యువ -- వికసిత భారత్" లక్ష్యాన్ని ప్రతి యువకుడు తన బాధ్యతగా భావించి మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థి, విద్యార్థినుల కోసం మ్యూజిక్, రీల్ మేకింగ్, పోయెట్రీ, డిబేట్, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, యువత సామాజిక బాధ్యత, వికసిత భారత్ నిర్మాణంలో యువత పాత్ర వంటి అంశాలను ప్రతిబింబించేలా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో పాల్గొన్న యువత ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్విజ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవనీత కృష్ణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ హెచ్‌వోడి మోహన్, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థి, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నవులూరి కుటుంబాన్ని పరామర్శించిన పిన్నెల్లి సోదరులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 7)

మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి కుమారుడు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ నవులూరి చెన్నారెడ్డి పార్థివదేహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ యువ నాయకులు పిన్నెల్లి వెంకట రామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరు గౌతమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్, ఎస్ఈసి సభ్యులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి), పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు యెనుముల మురళీధర్‌రెడ్డి, గురజాల నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డితో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.



## వాకా గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)

మండల పరిధిలోని కరేడు పంచాయతీ వాక గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం గత రెండు సంవత్సరాలుగా నమ్మకం అభివృద్ధి సంక్షేమం గురించి లోకల్ నాయకులు డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలు, కష్టసుఖాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. స్థానిక సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, కో క్లస్టర్ కోమట్ల వెంకటరామిరెడ్డి, 233బిఎల్ఎ వాయల శీను,234 గుమ్మడి శ్రీని వాసుల రెడ్డి, కోమట్ల శ్రీనివాస్ రెడ్డి, పాడి మేకల సుబ్రహ్మణ్యం, పెల్లేటి నాగరాజు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఎల్ఈడీ లైట్లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్ ఒక్క రోజులో 90 లైట్లు తొలగింపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సూచనలతో ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలో వాహనాలకు అక్రమంగా అమర్చిన ఎల్ఈడీ లైట్ల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఇప్పటివరకు ఆటోలు, కార్లు, బైకులు తదితర వాహనాల నుంచి సుమారు 2,300 ఎల్ఈడీ లైట్లను తొలగించారు. కాగా శుక్రవారం ఒక్కరోజులోనే 90 ఎల్ఈడీ లైట్లను తొలగించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనాలకు అధిక ప్రకాశం కలిగిన ఎల్ఈడీ లైట్లు అమర్చడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల కళ్లపై కాంతి పడటంతో రోడ్డు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పోలీసులు వివరించారు. దీంతో వాహనాలు అదుపు తప్పడం, ముందు వెళు తున్న వాహనాలను ఢీకొనడం వంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. ఇకపై వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా ఎల్ఈడీ లైట్లు అమర్చవద్దని వాహనదారులను ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ లు పాల్గొన్నారు

## మైదుకూరు వాసవి దేవస్థానంలో ఘనంగా 'శాకంబరీ దేవి' అలంకారం

### భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 7)

మైదుకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమ్మవారి 'శాకంబరీ దేవి' అలంకార మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉత్సవాల్లో భాగంగా శ్రీ వాసవి మాతను వివిధ రకాల తాజా కూరగాయలు, ఆకుకూరలు, ఫలాలతో నేత్రపర్వంగా అలంకరించారు. కూరగాయల పచ్చదనంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ అమ్మవారిని కూరగాయలు, ఫలాలతో 'శాకంబరీ దేవి' గా దివ్యంగా అలంకరించడం ఈ ఉత్సవం యొక్క ప్రధాన విశిష్టత. ఉదయం 11 గంటల నుంచి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాకంబరీ దేవి రూపంలో ఉన్న వాసవి మాతకు ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ పూజకు విచ్చేసిన మహిళల కోసం "ఒడిబియ్యం" కార్యక్రమం నిర్వహించి, విజేతగా నిలిచిన మహిళకు కానుకను సమర్పించారు. అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, భోజన ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ వాసవి మాతను ప్రార్థించాం. శాకంబరీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని, కుంకుమార్చన పూజల్లో పాల్గొనడం ఎంతో శుభపరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, కార్యదర్శి కోట అశోక్ కుమార్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బల్లాని సునంద, ప్రతినిధులు పబ్బతి గోపాల్, కొప్పరపు రామకృష్ణ, చింతగుంట కిషోర్, చిలంకూరి మారుతి, మల్లెమల పుల్లయ్య, మహేష్, సురేష్, పుట్టా శివ, మహిళా నాయకురాళ్లు శ్రీదేవి, మయూరి, జ్యోతి, దీపాలక్ష్మి, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.







# మన్నెరంపల్లెలో 'ఇంటింటికీ టీడీపీ' కి నీరాజనం

## సమస్యలపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తక్షణ స్పందన

### ప్రతి ఇంటికీ వెళ్లే ప్రజా సంక్షేమాన్ని ఆరా తీసిన ఎమ్మెల్యే

### అధికారులకు ఫోన్ చేసి స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు

### ప్రజల ఇబ్బందులు తీర్చడమే తన ప్రథమ కర్తవ్యం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**(షణ్ముఖ వెలుగు, దువ్వూరు, ఆగస్టు 7)**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, సంక్షేమ ఫలాల వివరాలను నేరుగా ప్రజల వద్దకే తీసుకెళ్లేందుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేపట్టిన "ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమం దువ్వూరు మండలం మన్నెరంపల్లె గ్రామంలో అత్యంత ఘనంగా సాగింది. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచారంలో ఎమ్మెల్యే గారు స్వయంగా పాల్గొని, ప్రతి ఇల్లూ తిరుగుతూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వృద్ధులు, మహిళలు, రైతులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాప్రతినిధిగా తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరాలన్నదే మా ధ్యేయం. మన్నెరంపల్లె గ్రామాభివృద్ధికి కావలసిన అన్ని నిధులను మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి కూటమి నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు, తెలుగుదేశం-జనసేన-భాజపా కార్యకర్తలు మరియు గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టారు.





# కొల్లూరుపాడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 7)**

మండల పరిధిలోని కొల్లూరుపాడు గ్రామం బూత్ నెంబర్ 249 లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు శుక్రవారం గత రెండు సంవత్సరాలుగా కుటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి సంక్షేమం గురించి లోకల్ నాయకులు డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రలాల్ వెలిచెర్ల ప్రభాకర్ (డీలర్) దామతోటి మల్లికార్జున, దోమతోటి మహేంద్ర, దామతోటి మహేష్, దామతోటి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయం

## పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణ పనులు

### యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

### మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 7)**

మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను మైదుకూరు ఎమ్మెల్యే మట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌తో కలిసి భవనాన్ని సందర్శించిన సందర్భంలో ఇచ్చిన ఆదేశాల అమలు పురోగతిని, నిర్మాణ నాణ్యతా ప్రమాణాలను ఈ సందర్భంగా ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలన అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాబోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా నూతన భవనానికి సంబంధించిన మిగిలిన అన్ని పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని, వీలైనంత త్వరగా భవనాన్ని పూర్తి చేసి విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన, నాణ్యమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన విశాలమైన తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, మెరుగైన పారిశుధ్య నిర్వహణతో పాటు అవసరమైన ఫర్నిచర్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చాలని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అనే స్పష్టమైన లక్ష్యంతో తమ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ప్రతి పేద, మధ్యతరగతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, విద్యార్థుల సంక్షేమం మరియు విద్యాభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ రంగానికి చెందిన ఇంజనీర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ2025 అక్రమాల పై సీబీఐ విచారణ జరపాలి

### వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి డిమాండ్

### రెండో రోజుకు చేరిన ఏపి జెన్ జెడ్ వార్ రిలే నిరాహార దీక్షలు

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి

### 10న మైదుకూరు పట్టణంలో భారీ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 7)**

డీఎస్సీ నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏపి జెన్ జెడ్ వార్ రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై, విద్యాశాఖ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ 2025 నియామకాల్లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై తక్షణమే సీబీఐ జదీ×చేత సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నైతిక బాధ్యత వహించాలి: డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమం: నిలిచిపోయిన ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, ఎన్నికల హామీ ప్రకారం నెలకు ₹3,000 చొప్పున నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలి. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆశలు నెరవేరి, వారికి పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని శెట్టిపల్లి స్పష్టం చేశారు. ఈ పోరాటంలో భాగంగా ఆగస్టు 10వ తేదీ సోమవారం నాడు మైదుకూరు పట్టణంలో నియోజకవర్గ స్థాయి విద్యార్థులు, యువత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.





# త్రోవగుంటలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 7)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ త్రోవగుంటలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జి కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు యర్రంనేని లక్ష్మినారాయణ, నావూరి కుమార్, కోటపూరి ప్రభుదాస్, యర్రంనేని వేణు, మండువ రమేష్, కోమాటినేని వీరభద్రరావుతో పాటు కూటమి నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వము ద్వారా సమస్యల పరిష్కారం

## మెట్టు గోవిందరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 7)**




మండలంలోని జమ్మలమడక గ్రామంలో దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0కార్యక్రమం మధ్యవర్తిత్వం ద్వారా సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవనం కొనసాగించవచ్చని మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0లో భాగంగా శుక్రవారం మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ చిన్న, చిన్న సమస్యలకు గొడవలు పెట్టుకుని కక్షలు, కార్పన్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకుండా మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర న్యాయ సేవా కమిటీ వారి యొక్క ఆదేశాల మేరకు, రాష్ట్ర న్యాయ సేవా కమిటీ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా న్యాయ సేవ కమిటీ వారి ఆదేశాల మేరకు మాచర్ల మండల న్యాయ సేవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 1 తేదీ నుండి 7 తేదీ వరకు గ్రామాలలో దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం పై అవగాహన ఏర్పాటు చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. అనంతరం జమ్మలమడక గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి జమ్మలమడక గ్రామంలోని ప్రజలకు దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే గొడవలు పెట్టుకోకుండా నైతిక ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని మీరు గొడవలు పెట్టుకుని ఆ గొడవలను మీ తల్లిదండ్రుల దగ్గరకు తీసుకెళ్లి వాటిని పెద్దవి చేసి పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడవద్దు అని గోవింద రెడ్డి తెలియజేశారు. అంతే కాకుండా మీరు ఇక్కడ జరిగినటువంటి దేశం కోసం మధ్యత్వం 3.0 కార్యక్రమాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేసి పోలీస్ స్టేషనులకు, కోర్టులకు వెళితే వచ్చేటటువంటి ఇబ్బందులు వారికి తెలియజేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మీరు తల్లిదండ్రులకు తెలియజేయాలని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటెన్సిఫ్ చేస్తున్న జూనియర్ లాయర్ రాజేశ్వరి, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఆర్ బుచ్చిబాబు, సిహెచ్ కెనడీ మాస్టారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, జమ్మలమడక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.